## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

జాతీయ తెలుగు దిన పత్రిక







PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 214 | ఆదివారం 9 ఆగస్టు 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-


### కేసీఆర్ నాయకత్వంలో
# మరో తెలంగాణ ఉద్యమం చేస్తాం

- కాంగ్రెస్ నేతలు చేస్తామన్న వరుణయాగాలపై స్పందించిన కేటీఆర్
- దైవకృపకు మానవ ప్రయత్నం కూడా ఉండాలి
- హిల్ట్ పాలసీలో డబ్బులు చెల్లిస్తే నష్టపోతారు
- మీడియాతో కేటీఆర్ ఇష్టాగోష్టి
- 'కేసీఆర్ చేసినన్ని యాగాలు మరెవరూ చేయలేదు'



హైదరాబాద్

హైదరాబాద్‌లో ఇండస్ట్రియల్ ఏరియాల్లోని భూములను మల్టీ పర్పస్ జోన్లుగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హిల్ట్) పాలసీ మీద సెప్టెంబర్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. 10 వేల ఎకరాల భూమిని ఎవరికో ధారాధత్తం చేసే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ విధానంపై - మిగతా3లో

## 'వికసిత్ భారత్' సాకారంలో యువతదే కీలక పాత్ర

- సవాళ్లే అవకాశాలుగా మారుతాయి
- నేర్చుకునే వాడు గెలుస్తాడు
- ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో ప్రధాని మోదీ
- ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రతిష్టాత్మక పురస్కారాల ప్రదానం
- స్వావలంబన అనేది వికసిత్ భారత్ అభివృద్ధికి పునాది





## చైనా మ్యాప్ వార్‌కు భారత్ గట్టి కౌంటర్

- అరుణాచల్‌లో 27 ప్రాంతాలకు అధికారిక పేర్లు
- అరుణాచల్ ప్రదేశ్‌లో 27 ప్రాంతాలకు అధికారిక పేర్లు ఖరారు
- సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల్లో పేర్లను చేర్చిన కేంద్ర ప్రభుత్వం

### తెలంగాణ ప్రజలకు
# ట్రిపుల్ బొనాంజా

- ప్రభుత్వం నుంచి మూడు శుభవార్తలు
- ఆగస్ట్ 15న ఒకేసారి మూడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుంది
- ఈ మేరకు సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు
- ఇప్పటికే ప్రభుత్వం కార్యక్రమాల ప్రారంభానికి అన్నీ సిద్ధం చేసింది
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వీటిని ప్రారంభించనున్నారు





హైదరాబాద్

తెలంగాణలోని ప్రజలకు గుడ్ న్యూస్. రేవంత్ సర్కార్ ఆగస్ట్ 15న ట్రిపుల్ బొనాంజా అందించనుంది. ఒకేసారి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే మూడు కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుంది. కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త పింఛన్ల పంపిణీతో పాటు గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ చట్టాన్ని అమల్లోకి తీసుకురానుంది. ఈ మూడు కీలక కార్యక్రమాలను ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రారంభించనుంది. వీటి వల్ల రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజలు లబ్ది పొందనున్నారు. సీఎం రేవంత్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. వీటి వివరాలు ఇప్పుడు చూద్దాం. తెలంగాణలోని రేషన్‌కార్డుదారులందరికీ కొత్త స్మార్ట్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. హైదరాబాద్‌లో - మిగతా3లో

## దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేసిందేం లేదు



- నీతులు మాత్రమే చెబుతుంటారు
- స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించింది
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శ
- బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి భాగస్వామ్యం లేదు
- రాహుల్ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని ప్రశంస

### సాగునీటి నిర్వహణ
# డిజిటలైజేషన్

- దిశగా ప్రభుత్వం అడుగులు
- 'స్టేట్ వాటర్ ఇన్ఫర్మేటిక్ సెంటర్' ఏర్పాటుకు నిర్ణయం
- వరదలు, కరవు పరిస్థితులను ముందుగానే అంచనా
- ఒకే వేదికపైకి ప్రాజెక్టుల నిర్వహణ, చెరువుల పర్యవేక్షణ
- సాగునీటి పంపిణీ, జలాశయాల నిర్వహణ, వరద నియంత్రణ
- ప్రవాహం రియల్ టైమ్‌లో పర్యవేక్షణ



హైదరాబాద్

సాగునీటి రంగాన్ని పూర్తిగా డేటా, సాంకేతిక ఆధారిత వ్యవస్థగా మార్చి జలవనరుల నిర్వహణ మరింత సులభం చేసేందుకు నీటిపారుదలశాఖ సన్నద్ధమవుతోంది. వరదల నుంచి కరవు వరకు చెరువులు మొదలు భారీ ఎత్తిపోతల పథకాల వరకు నీటినిర్వహణలో సమర్థత పెంచేలా డిజిటల్ విధానం రూపొందించనుంది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డబ్ల్యూ-అమృతం పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నీటిపారుదలశాఖ ఆధ్వర్యంలో దిల్లీలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రతిపాదనలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సాగునీటి నిర్వహణను పూర్తిగా డిజిటలైజేషన్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం - మిగతా3లో



## సరిహద్దులకు 1కి.మీ పరిధిలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయొద్దు

- కేంద్రం కొత్త మార్గదర్శకాలు జారీ
- ఎల్ఓసీ, ఎల్ఏసీ, అంతర్జాతీయ సరిహద్దులకు 1 కి.మీ. వరకు కొత్త ప్రాజెక్టులకు అనుమతి లేదు
- 50 కి.మీ. పరిధిని సున్నిత ప్రాంతంగా ప్రకటించిన కేంద్రం
- 50 కి.మీ.లోపు ప్రాజెక్టులకు హోంశాఖ అనుమతి తప్పనిసరి!

### ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో
# వసూళ్ల దందా!

- ఇదేంటని అడిగితే అడ్మిషన్ కావాలా వద్దా అంటూ ప్రశ్నలు
- ఎన్‌బీఏ పేరుతో రూ.22 వేల వసూలు
- ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల దోపిడీ
- అక్రిడిటేషన్ గుర్తింపు లభిస్తే కొత్త కోర్సులకు నాణ్యమైన ముద్ర పడినట్లే
- ఖర్చులుంటాయిగా అంటూ అధికారుల సమాధానాలు



హైదరాబాద్

ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరుతున్న విద్యార్థుల నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ పేరుతో కొన్ని ప్రైవేటు కాలేజీలు రూ.22 వేలు చొప్పున వసూలు చేస్తున్నాయి. మంచి బ్రాంచిల్లో సీటొచ్చింది కదా! సర్లే ఇచ్చేద్దాం అనుకుని విద్యార్థుల తల్లిదండ్రులు అదనంగా చెల్లిస్తున్నారు. మేడ్చల్‌కు సమీపంలోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాల రూ.60 లక్షల అదనంగా వసూలు చేసుకుంది. ఈ వసూళ్లపై జేఎన్‌టీయూ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు లభిస్తే కొత్త కోర్సులకు నాణ్యమైన ముద్ర పడినట్లే. ఫీజులు పెంచుకునేందుకు కూడా - మిగతా3లో



## మహిళా రిజర్వేషన్లకు షరతులెందుకు?

- రాహుల్, రిజిజు మధ్య మాటల యుద్ధం
- మహిళా రిజర్వేషన్ చట్టం అమలుపై కేంద్రాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ
- డీలిమిటేషన్ ప్రక్రియతో రిజర్వేషన్లను ఎందుకు ముడిపెడుతున్నారని ప్రశ్న

# అడవితో బంధం.. నేలతో అనుబంధం.. అస్తిత్వమే ఆదివాసీ ఆత్మగౌరవం

ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రన్ న్యూస్ ప్రత్యేక కథనం భూమి కోసం పోరాటం.. హక్కుల కోసం ఉద్యమం.. భాష కోసం తపన.. సంస్కృతి కోసం పరిరక్షణ.. అడవిని కేవలం చెట్ల సమూహంగా చూడని జీవన విధానం ఆదివాసీలది. కొండలు, వాగులు, నదులు, అడవులు, పుట్టలు, పంటలు.. ప్రకృతిలోని ప్రతి అంశంతో ఒక ఆత్మీయ అనుబంధాన్ని ఏర్పరచుకుని తరతరాలుగా జీవిస్తున్న సమూహాలు ఆదివాసీలు. ప్రకృతిని కాపాడుతూ.. ప్రకృతితో కలిసి బతుకుతూ.. తమ ప్రత్యేకమైన భాష, సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను తరతరాలకు అందిస్తున్న ఆదివాసీ సమాజానికి ఆగస్టు 9 ప్రత్యేకమైన రోజు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 1982 ఆగస్టు 9న ఐక్యరాజ్యసమితి ఆదివాసీ జనాభాపై ఏర్పాటు చేసిన కార్యబృందం తొలిసారి సమావేశమైన రోజును గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 1994లో ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9ను ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించింది. అడవి వారి జీవితం.. భూమి వారి హక్కు ఆదివాసీ జీవనానికి భూమి కేవలం ఆస్తి కాదు.. అది వారి జీవనాధారం. తరతరాలుగా సాగు చేసుకున్న భూమి, అడవిపై ఆధారపడి సేకరించే అటవీ ఉత్పత్తులు, నీటి వనరులు, పశువుల మేత ప్రాంతాలు.. ఇవన్నీ వారి జీవన విధానంలో అంతర్భాగాలు. అందుకే ఆదివాసీ ప్రాంతాల్లో భూమి రక్షణ అత్యంత కీలకం. 1/70 చట్టంగా ప్రజల్లో ప్రాచుర్యంలో ఉన్న భూమి బదలాయింపు నియంత్రణ నిబంధనలు షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజన భూములు గిరిజనేతరులకు అక్రమంగా బదలాయిపోకుండా రక్షణ కల్పించే ముఖ్యమైన న్యాయపరమైన సాధనం. నిబంధనలకు విరుద్ధంగా భూమి బదలాయింపు జరిగితే దానిని పరిశీలించి, చట్టవిరుద్ధమని తేలితే భూమిని గిరిజనులకు తిరిగి అందించే ప్రక్రియకు అవకాశం ఉంది. భూమి పత్రాలు చేతిలో ఉండటం మాత్రమే కాదు.. భూమిపై హక్కు, ఆ హక్కుపై అవగాహన, ఆ హక్కును కాపాడుకునే చైతన్యం కూడా ఆదివాసీ సమాజానికి అవసరం. రాజ్యాంగం ఇచ్చిన రక్షణ.. హక్కులే వారి బలం భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ షెడ్యూల్డ్ ప్రాంతాలు, షెడ్యూల్డ్ తెగల పరిపాలనకు ప్రత్యేకమైన రాజ్యాంగ రక్షణను కల్పిస్తుంది. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజన భూముల బదలాయింపును నియంత్రించేందుకు ప్రత్యేక నిబంధనలు రూపొందించే అధికారాన్ని కూడా ఐదవ షెడ్యూల్ కల్పిస్తుంది. అలాగే అటవీ హక్కుల చట్టం వంటి చట్టాలు అటవీ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తూ, అడవిపై ఆధారపడి జీవిస్తున్న సమూహాల హక్కుల గుర్తింపుకు ప్రాధాన్యం ఇస్తాయి. అయితే చట్టాలు ఉండటం ఒక్కటే సరిపోదు. ఆ చట్టాలపై ఆదివాసీలకు అవగాహన ఉండాలి.. హక్కులు అమలయ్యేలా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలి.. గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యం ఉండాలి. గ్రామసభే ఆదివాసీ గొంతుక ఆదివాసీ ప్రాంతాల్లో గ్రామసభకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. గ్రామానికి సంబంధించిన అభివృద్ధి, వనరులు, జీవనాధారం, భూమి, అడవి వంటి అంశాల్లో స్థానిక ప్రజల అభిప్రాయానికి విలువ ఇవ్వడం ప్రజాస్వామ్యానికి బలం. "మా ఊరు.. మా అడవి.. మా భూమి.. మా నిర్ణయం" అనే భావన కేవలం నినాదంగా మిగలకుండా ప్రజల భాగస్వామ్యంతో గ్రామస్థాయి పాలన బలపడాల్సిన అవసరం ఉంది. భాష పోతే.. ఒక చరిత్ర పోయినట్టే ఆదివాసీ సమాజం అస్తిత్వంలో భాషకు అత్యంత ముఖ్యమైన స్థానం ఉంది. ఒక తరం నుంచి మరో తరానికి కథలు, పాటలు, జానపద గాథలు, ప్రకృతి జ్ఞానం, వేట--వ్యవసాయ అనుభవాలు, ఔషధ మొక్కల పరిజ్ఞానం, కుటుంబ సంప్రదాయాలు.. ఎన్నో విషయాలు భాష ద్వారానే ప్రయాణిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక ఆదివాసీ భాషలు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. పాఠశాలల్లో, ప్రజా జీవితంలో వినియోగం తగ్గడం అనేక భాషలకు సవాలుగా మారుతోంది. అందుకే ఆదివాసీ భాషను ఇంట్లో మాట్లాడటం మాత్రమే కాదు.. పాఠశాలల్లో, సాహిత్యంలో, పాటల్లో, జానపద కళల్లో, ప్రజా జీవితంలో నిలబెట్టడం కూడా అవసరం. సంస్కృతి వారి గుండె చప్పుడు ఆదివాసీ సంస్కృతి అంటే కేవలం నృత్యం, పాటలు, పండుగలు కాదు. ప్రకృతిని గౌరవించడం.. పెద్దలను గౌరవించడం.. సమాజంగా కలిసి జీవించడం.. పండుగలను సామూహికంగా నిర్వహించడం.. సంప్రదాయ జ్ఞానాన్ని తరతరాలకు అందించడం.. ప్రకృతి వనరులను బాధ్యతగా వినియోగించడం.. ఇవన్నీ ఆదివాసీ జీవన తత్వంలో భాగాలు. వారి పండుగల్లో ప్రకృతితో ఉన్న అనుబంధం కనిపిస్తుంది. వారి పాటల్లో అడవి పలుకుతుంది. వారి జానపద కథల్లో తరతరాల చరిత్ర దాగి ఉంటుంది. వారి కళల్లో వారి జీవన విధానం ప్రతిబింబిస్తుంది. అందుకే ఆదివాసీ సంస్కృతిని "ప్రదర్శన కోసం ఉన్న కళ"గా కాకుండా.. జీవించి ఉన్న నాగరికతగా చూడాలి. ఆదివాసీ జ్ఞానం.. ప్రపంచానికి అవసరమైన సంపద అడవిలో ఏ మొక్కకు ఏ ఉపయోగం? ఏ కాలంలో ఏ పంట వేయాలి? నీటి వనరులను ఎలా కాపాడాలి? ప్రకృతిలో మార్పులను ఎలా గుర్తించాలి? వాతావరణానికి అనుగుణంగా జీవన విధానాన్ని ఎలా మార్చుకోవాలి? ఇలాంటి ఎన్నో జ్ఞాన సంపదలు ఆదివాసీ సమాజాల్లో తరతరాలుగా కొనసాగుతున్నాయి. ఐక్యరాజ్యసమితి కూడా ఆదివాసీ సమాజాలను ప్రాచీన జ్ఞానం, సాంస్కృతిక వారసత్వం, జీవ వైవిధ్య పరిరక్షణలో కీలక భాగస్వాములుగా గుర్తిస్తోంది. అభివృద్ధి కావాలి.. కానీ అస్తిత్వాన్ని కోల్పోకుండా ఆదివాసీ ప్రాంతాలకు రహదారులు కావాలి.. విద్య కావాలి.. వైద్యం కావాలి.. ఉపాధి అవకాశాలు కావాలి.. సాంకేతిక పరిజ్ఞానం కావాలి.. యువతకు మెరుగైన భవిష్యత్తు కావాలి. అదే సమయంలో వారి భూమి, అడవి, నీరు, భాష, సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక అస్తిత్వం కూడా కాపాడాలి. అభివృద్ధి పేరుతో వారి జీవన విధానమే కనుమరుగైతే అది సంపూర్ణ అభివృద్ధి కాదు. ఆదివాసీల భాగస్వామ్యంతో, వారి హక్కులను గౌరవిస్తూ జరిగే అభివృద్ధే నిజమైన అభివృద్ధి. హక్కుల కోసం అవగాహన.. భవిష్యత్తు కోసం ఐక్యత నేటి ఆదివాసీ యువత చదువులో ముందుకు రావాలి. తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలి. రాజ్యాంగం, చట్టాలు, ప్రభుత్వ పథకాలు, విద్య, ఉపాధి అవకాశాలపై తెలుసుకోవాలి. పాత తరాల నుంచి వచ్చిన మంచి సంప్రదాయాలను కాపాడుతూ.. ఆధునిక ప్రపంచంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలి. అడవిని కాపాడటం అంటే ఆదివాసీలను కాపాడటం మాత్రమే కాదు.. భవిష్యత్ తరాల జీవనాన్ని కాపాడటం కూడా. ఆదివాసీ దినోత్సవం.. ఒక శుభాకాంక్ష మాత్రమే కాదు ఆగస్టు 9న ఆదివాసీలకు శుభాకాంక్షలు చెప్పడం ఒక సంప్రదాయం కావచ్చు. కానీ ఆ శుభాకాంక్షలకు నిజమైన అర్థం రావాలంటే వారి హక్కుల పట్ల గౌరవం పెరగాలి. వారి భూమి వారికి దక్కాలి.. వారి అడవి వారికి అండగా ఉండాలి.. వారి భాష తరతరాలకు వినిపించాలి.. వారి సంస్కృతి సజీవంగా ఉండాలి.. వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందాలి.. వారి యువతకు అవకాశాలు రావాలి.. వారి గ్రామసభకు గౌరవం ఉండాలి.. వారి అస్తిత్వానికి సంపూర్ణ రక్షణ ఉండాలి. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రన్ న్యూస్ జాతీయ తెలుగు దినపత్రిక తరపున దేశవ్యాప్తంగా ఉన్న ఆదివాసీ సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఆదివాసీ అస్తిత్వం చిరకాలం వర్ధిల్లాలి.. ఆదివాసీ హక్కులు బలోపేతం కావాలి.. భాష,భూమి, అడవి సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఆదివాసీ అంటే వెనుకబడినవారు కాదు.. ప్రకృతిని కాపాడుతూ భవిష్యత్తుకు దారి చూపుతున్న మూల సంస్కృతికి వారసులు.




## రాష్ట్ర ఖజానా ఖాళీ ఉచిత పథకాలే కారణం తెలంగాణ హైకోర్టు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 8.** ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు ఆందోళన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదంలో పడుతుందని హెచ్చరిక ఖజానా ఖాళీ అవడానికి ఉచితాలే కారణమని వ్యాఖ్య కోటీశ్వరులకు రైతుబంధు ఇవ్వడంపై నిలదీత తెలంగాణలో అమలు చేస్తున్న ఉచిత పథకాలపై హైకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పథకాల వల్ల రాష్ట్రంలో త్వరలోనే తీవ్రమైన ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతాయని హెచ్చరించింది. రాష్ట్ర ఖజానాలో నిధులు లేకపోవడానికి ఈ ఉచిత పథకాలే ప్రధాన కారణమని జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది.కంటోన్మెంట్ బోర్డుకు సర్‌ఛార్జి బకాయిల చెల్లింపునకు సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసు విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది."కోటీశ్వరులకు రైతుబంధు, లగ్జరీ బైక్‌లపై తిరిగే వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎలా ఇస్తారు?" అని ధర్మాసనం ప్రభుత్వాన్ని నిలదీసింది."ఉచితాల వల్ల గ్రామాల్లో కూలీలు దొరకక రైతులు ఏడుస్తున్నారు. ప్రజలు కష్టపడి పనిచేసే రోజులను వీడియోల్లో చూసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేసింది. రాష్ట్ర జనాభా కన్నా రేషన్ కార్డుల్లో ఉన్న సభ్యుల సంఖ్య అధికంగా ఉందని తెలిపింది.

## పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ముగ్ధంపురం కేసీఆర్ (చాపర్తి బిక్షపతి).



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 8.** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మగ్ధంపురం కేసీఆర్ గా పిలువబడే చాపర్తి బిక్షపతి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ది చేసిన సేవలను స్మరించుకుంటూ అలాంటి నాయకుని తో పని చేయడం గర్వంగా ఉందన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ఆశయ సాధనలో మునుముందు కొనసాగుతానన్నారు.

## బాలికల విద్య అభివృద్ధికి సైకిలను బహుకరించి తోడ్పాటు అందించిన మాజీ సర్పంచ్ మండల రవీందర్.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 8.** జెడ్పిహెచ్ఎస్ ఇటికాలపల్లి పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కొండ సముద్రం తండకు చెందిన జన్ను ఐశ్వర్య ప్రతిరోజు 10 కిలోమీటర్లు నడిచి పాఠశాలకు రావడం తెలుసుకున్న ఇటికాలపల్లి మాజీ సర్పంచ్ మండల రవీందర్ బాలిక విద్య అభివృద్ధి కోసం తనవంతు సహాయంగా నూతన సైకిల్ కొనుగోలు చేసి బహుకరించారు.ఈ సైకిల్ ను నర్సంపేట మండల విద్యాధికారి కొర్ర సారయ్య మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి చేతుల మీదుగా అమ్మాయి తల్లి మరియు విద్యార్థినికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.ఈ సందర్భాన్ని ఉద్దేశించి ఎంఈఓ సారయ్య మాట్లాడుతూ బాలికల విద్య ద్వారానే దేశం పురభివృద్ధి చెందుతుందని వసతులు లేక ఏ ఒక్క అమ్మాయి కూడా చదువుకు దూరం కాకూడదని ,అమ్మాయి చదువుకు సహకరించిన రవీందర్ ని అభినందించారు.

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు



**శ్రీశైలం, ఆగస్టు 8, రన్ న్యూస్ ప్రతినిధి:** శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. జూరాల ప్రాజెక్టు నుంచి 2,45,183 క్యూసెక్కుల నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతోంది. ప్రస్తుతం జలాశయం నుంచి నీటి విడుదల నిల్‌గా ఉంది. ?? ఇన్‌ఫ్లో: 2,45,183 క్యూసెక్కులు ?? ఔట్‌ఫ్లో: నిల్ ?? పూర్తి స్థాయి నీటిమట్టం: 885 అడుగులు ?? ప్రస్తుత నీటిమట్టం: 863.90 అడుగులు ?? పూర్తి స్థాయి నీటి నిల్వ: 215.8070 టీఎంసీలు ?? ప్రస్తుత నీటి నిల్వ: 118.6216 టీఎంసీలు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నప్పటికీ కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ఇంకా ప్రారంభం కాలేదు.

## పెద్ది కుటుంబానికి పెద్దదిక్కుగా అధినేత కేసీఆర్.

స్వర్గీయ పెద్ది దర్శన్ రెడ్డి కుటుంబానికి, పార్టీ తరపున

రెండు కోట్ల 25 లక్షల రూపాయల అందజేత.

పార్టీ సీనియర్లు వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించి నిర్ణయం తీసుకున్న అధినేత కేసీఆర్.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 8.** ఇటీవల అనారోగ్యంతో మరణించిన స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలవాలని అధినేత కేసిఆర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా, సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరోకోటి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించారు.అదే సమయంలో, పెద్ది సుదర్శన్ రెడ్డి తల్లి అమృతమ్మ వృద్ధాప్యంలో ఉన్నందున వారి బాగోగుల కోసం మరో 25 లక్షలు రూపాయలను తల్లి పేరు మీద బ్యాంకులో జమ చేయాలని కెసిఆర్ నిర్ణయించారు.తద్వారా మొత్తంగా, 2 కోట్ల 25 లక్షల రూపాయలను పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి భారత రాష్ట్ర సమితి ఆర్థిక సహాయాన్ని అందిస్తూ అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నది.ఇంతటితోనే కాకుండా పిల్లల భవిష్యత్తు, వారి చదువు తదితర కుటుంబ సంక్షేమానికి సంబంధించి పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తూ అండగా నిలుస్తుందని అధినేత తెలిపారు.ఈ మేరకు పార్టీ సీనియర్లతో పాటు వరంగల్ జిల్లా పార్టీ సీనియర్ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు.కాగ దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి దశదినకర్మల కార్యక్రమాలు ముగిసిన తర్వాత జిల్లా పార్టీ ముఖ్యులు కూర్చొని వారి కుటుంబానికి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటారనీ, ఎల్లకాలం వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని కేసీఆర్ పునరుద్ఘాటించారు.

## కిట్స్ వరంగల్‌లో బీటెక్ విద్యార్థుల ఓరియంటేషన్ ప్రోగ్రామ్ విజయవంతం.






**రన్ న్యూస్ :ఆగస్ట్. 8వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.** వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్)లో, 2026–27 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ శనివారం విజయవంతంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సుమారు 3,000 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు,అధ్యాపకులు పాల్గొనడం జరిగింది .కిట్స్ వరంగల్ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు, కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక జ్ఞానంతో పాటు నైపుణ్యాలు, నైతిక విలువలు ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థులు తమ జ్ఞానాన్ని ఆచరణలో పెట్టి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.కిట్స్ అదనపు కార్యదర్శి,వోడితాల సతీష్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ద్వారా పాఠ్యేతర కార్యక్రమాల్లో పాల్గొని నాయకత్వ లక్షణాలను, పెంపొందించుకోవాలని అన్నారు.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్, కె. అశోక్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు, మార్గదర్శకత్వం అందించేందుకు అధ్యాపకులు,ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలక మండలి సభ్యులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ ఆగస్టు 11 నుంచి 14 వరకు,నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు.



చెన్నరావుపేట మండల కేంద్రం మరియు అమీనాబాధ్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాప సభ అన్నదాన కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజా సేవలో అందించిన సేవలను, తెలంగాణ ఉద్యమంలో పోషించిన కీలక పాత్రను, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషిని స్మరించుకున్నారు. నర్సంపేట కి సాగునీరు, మెడికల్ కాలేజీ, తెచ్చిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డికే దక్కుతుంది. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పార్టీకి, తెలంగాణ ఉద్యమానికి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని లోటని పేర్కొన్నారు.పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పత్తి నాయక్, మాజీ ఎంపీపీ జక్కా అశోక్ ,అమీనాబాద్ సహకార సంఘం మాజీ చైర్మన్ మురారి రవి, మాజీ జెడ్పిటిసి జునుంతుల రాంరెడ్డి, చెన్నారావుపేట మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగాల్లో భారీ స్కాం.

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 8.** ఒకే ఆధార్ నంబర్.. రెండు పేర్లు.. రెండు ఉద్యోగాలు వేర్వేరు శాఖల్లో ఉద్యోగులుగా లక్షల జీతాలు దోచుకుంటున్న అక్రమార్కులు.40 అనుమానాస్పద కేసుల్లో 80 మంది డూప్లికేట్ ఉద్యోగుల గుర్తింపు.తెలంగాణలో రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, వైద్య, విద్యా శాఖల్లో దాదాపు 80 మంది నకిలీ ఉద్యోగులను గుర్తించిన ఆర్థిక శాఖ.ఒకే ఆధార్ నంబర్‌పై, రెండు పేర్లు, రెండు ఉద్యోగాలు చేస్తూ, రెండు శాఖల నుంచి లక్షల్లో జీతం దోచుకుంటున్న డూప్లికేట్ ఉద్యోగులు,ఉద్యోగుల ఆధార్ కార్డు వివరాలు పరిశీలించే క్రమంలో బయటపడిన కుంభకోణం.ఒకే ఆధార్ నంబర్‌పై ఓ శాఖలో పురుషుడిగా, మరో శాఖలో మహిళగా నమోదైన ఉద్యోగి, మరో ఆధార్ నంబర్‌పై ఒక శాఖలో ఒక మతం పేరు, మరో శాఖలో మరో మతం పేరుతో ఉద్యోగిగా నమోదైనట్టు గుర్తింపు.వీరంతా రెగ్యులర్ ఉద్యోగులు కావడం గమనార్హం.ప్రజారోగ్య శాఖలో డి.ప్రమీల రాణి, కె.ప్రమీల పేరుతో ఒకే ఆధార్ నంబర్‌పై రెండు ఉద్యోగాలు.విద్యా శాఖలో కిందింటి మోహన్ రెడ్డి, బసిరెడ్డి మోహన్ రెడ్డి పేర్లతో ఒకే ఆధార్ నంబర్‌పై రెండు ఉద్యోగాలు.రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ విభాగంలో డి.లావణ్య, రమాదేవి పేరిట ఒకే ఆధార్ నంబర్‌పై రెండు ఉద్యోగాలు.రెవెన్యూ శాఖలో అన్నపూర్ణ, డీజీపీ కార్యాలయంలో అన్నపూర్ణ పేరిట ఒకే ఆధార్ నంబర్‌పై రెండు ఉద్యోగాలు, రెండు జీతాలు.పంచాయతీరాజ్ శాఖలో సంతోష్ కుమార్ నీలకంఠ, బీర సతీష్ రెడ్డిల పేరిట ఒకే ఆధార్ నంబర్‌పై రెండు ఉద్యోగాలు, అదే శాఖలో చిలుకూరి సుదర్శన్, పలస ముత్యాలు పేరిట డూప్లికేట్ ఉద్యోగాలు గుర్తింపు.ఇలా అనేక శాఖల్లో ఒకే ఆధార్ నంబర్‌తో రెండు ఉద్యోగాలు చేస్తున్నట్టు నకిలీ పత్రాలు సృష్టించి లక్షల్లో జీతాలు కొల్లగొడుతున్న డూప్లికేట్ ఉద్యోగులు.కేవలం మార్చి, ఏప్రిల్, మే నెలల్లోనే ఒక్కో డూప్లికేట్ ఉద్యోగి దాదాపు రూ.5 లక్షల జీతం అందుకున్నట్టు గుర్తించడంతో విచారణకు ఆదేశించిన చీఫ్ సెక్రటరీ.

# సీపీ సజ్జనార్‌పై మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేసిన ఉదయ్ కృష్ణారెడ్డి.

సీపీ తన కుటుంబ సభ్యులను ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించాడంటూ ఫిర్యాదు.
కస్టడీ సమయంలో విచారణ చేసిన ప్రతి పోలీసుపై ఫిర్యాదు చేస్తున్న ఉదయ్ కృష్ణారెడ్డి.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 8.** నిబంధనలకు విరుద్ధంగా అత్తాపూర్ పోలీసులు వ్యవహరించారని, తనపై అనుచితంగా ప్రవర్తించారని, బూతులు తిట్టారని ఉప్పర్‌పల్లి కోర్టు దృష్టికి తీసుకువెళ్లిన ఉదయ్.అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ముగిసిన ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కస్టడీ.కస్టడీ ముగిసిన అనంతరం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచిన పోలీసులు.నిన్న రాత్రి ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని విచారించేందుకు అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సీపీ సజ్జనార్ .నిన్న విచారణ సమయంలో చాలా అభ్యంతరకర మాటలు మాట్లాడారని సీపీ సజ్జనార్‌పై ఉదయ్ కృష్ణారెడ్డి మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు.మేజిస్ట్రేట్ నుంచి అందరినీ బయటకు పంపించిన జడ్జి.సీపీ సజ్జనార్‌తో పాటు విచారణ చేసిన పోలీసులకు నోటీసులు ఇవ్వాలంటూ మేజిస్ట్రేట్‌కు తెలిపిన ఉదయ్ కృష్ణారెడ్డి.మేజిస్ట్రేట్ ముందు బోరున విలపించిన ఉదయ్ కృష్ణారెడ్డి.సీసీటీవీ కెమెరాలు లేని చోట విచారణ చేసినట్లు ఆరోపణ.రిటైర్డ్ ఏసీపీ పూర్ణచందర్ రావు విచారణలో ఎలా పాల్గొంటాడంటూ అడ్వకేట్ ప్రశ్న?అడ్వకేట్లను కూడా చంపేస్తామని బెదిరించినట్లు తెలిపిన ఉదయ్ కృష్ణారెడ్డి, అతని అడ్వకేట్లు టాస్క్ ఫోర్స్ ఆఫీస్‌కు తీసుకెళ్లి టార్చర్ చేసి, కొట్టారంటూ మేజిస్ట్రేట్ ముందు తెలిపిన ఉదయ్ కృష్ణారెడ్డి.13 మంది తెలుగు ట్రైనీ ఐపీఎస్‌లు ఉన్నారని,వారి జీవితాలు కూడా నాశనం చేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదు.అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్‌కు షోకాజ్ నోటీసు.సీసీటీవీ కెమెరాలు లేని చోట ఎలా విచారణ చేశారని ప్రశ్న? రెండు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని తెలిపిన మేజిస్ట్రేట్.అత్తాపూర్ పోలీసులపై ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ పిటిషన్.అత్తాపూర్ పోలీసులకు నోటీసులు ఇచ్చిన కోర్టు.

## హువార్ డ్యాం జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 8.** అమెరికాలోని నెవాడా మరియు అరిజోనా ఉభయ రాష్ట్రాల సరిహద్దులలో కొలరాడో నదిపై నిర్మించిన హువార్ డ్యామ్ మరియు జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరియు కుటుంబ సభ్యులు. ప్రపంచంలో పురాతన మరియు అతి పెద్ద జల విద్యుత్ కేంద్రాల్లో ఒకటైన ఈ ప్రాజెక్టును సందర్శించి దాని యొక్క ప్రత్యేకతలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు మరోసారి కోర్టు ధిక్కరణ నోటీసులు.






**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 8.** ఒవైసీ కాలేజ్ అక్రమ నిర్మాణాల కేసులో జయేష్ రంజన్‌తో పాటు, మరికొంత మంది అధికారులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసిన తెలంగాణ హైకోర్టు.సల్కం చెరువులో అక్రమంగా ఒవైసీ కాలేజ్ నిర్మించారని ఆధారాలున్నా, చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినా,అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు.పిటిషన్ విచారిస్తూ పురపాలక ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పాటు, విద్య, రెవెన్యూ, నీటిపారుదల శాఖల ఉన్నతాధికారులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసిన హైకోర్టు.తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసిన న్యాయమూర్తి నోటీసులు పంపారు.

## ప్రజా హక్కుల పరిరక్షణకు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసిన జంగిటి శ్రీనివాస్.

శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన
వరంగల్ జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 8.** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ జన్మదినం సందర్భంగా వరంగల్ జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి మన్యం వీరేందర్ రెడ్డి వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు సాధ బోయిన రాజు చెన్నారావుపేట మండల అధ్యక్షుడు గుగులోతు రవీందర్ నాయక్ దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్ నెక్కొండ మండల అధ్యక్షుడు జాటోత్ అనిల్ నాయక్ నర్సంపేట మండల అధ్యక్షుడు కట్ల మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజా హక్కుల పరిరక్షణకు కృషి చేస్తు ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థలపై అవగాహన కల్పించడం, తమ హక్కులను చట్టబద్ధంగా వినియోగించుకునేలా ప్రోత్సహించడం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పనిచేయడం వంటి కార్యక్రమాల్లో ఆయన చూపుతున్న నిబద్ధత, నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథం ప్రశంసనీయం.ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న సేవలు నిరంతరం కొనసాగాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, విజయాలు మరియు ప్రజాభిమానంతో నిండిన భవిష్యత్తు ఆయనకు కలగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పింఛన్‌దారుడు మరణిస్తే భాగస్వామికి వెంటనే పెన్షన్!..



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 8.** తెలంగాణలో పింఛన్‌దారుడు మరణిస్తే,వారి జీవిత భాగస్వామికి ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే పెన్షన్‌ను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.'చేయూత' పథకంలో భాగంగా దివ్యాంగులు, అనారోగ్య బాధితుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా భార్య లేదా భర్తకు పెన్షన్ ఇవ్వబడుతుంది.వితంతువులు, ఒంటరి మహిళలకు ఈ విషయంలో ప్రాధాన్యం ఉంటుంది.ఈ నిర్ణయాన్ని తక్షణమే అమలు చేసేందుకు వీలుగా డీఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్లకు ప్రత్యేక లాగిన్ సదుపాయం అందుబాటులోకి తెచ్చారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవం--2026 వేడుకలకు ఆత్మీయ ఆహ్వానం




పల్నాడు జిల్లా: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం--2026 సందర్భంగా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వం, కళలు మరియు సమాజానికి వారు అందిస్తున్న సేవలను గౌరవిస్తూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు గౌరవనీయులైన ప్రజాప్రతినిధులు, అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు మరియు ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పల్నాడు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఆత్మీయంగా ఆహ్వానించారు. గిరిజన సమాజం యొక్క గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు వారి అభివృద్ధికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరూ విచ్చేసి గిరిజన సమాజానికి తమ మద్దతు, ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు.

## ఎన్. సి. సి.శిక్షణ పొందిన యువత దేశానికే ఆదర్శమవ్వాలి.

ప్రారంభ సమావేశంలో క్యాడెట్లను
ఉద్దేశించి ప్రసంగించిన క్యాట్ -వి.వి. ఎస్. సి.(ఐ. జి. సి.)
క్యాంపు కమాండెంట్ గ్రూప్ క్యాప్టెన్ ఆశిష్ దనాకె.






**రన్ న్యూస్ :ఆగస్ట్. 8.వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.** నేడు అనగా, 07.08.2026. శుక్రవారము నుండి, ప్రారంభం అయిన సమ్మిళిత వార్షిక శిక్షణా శిబిరాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, యువత క్రమశిక్షణను పెంపొందించుకుని, జీవన సాఫల్యాన్ని పొందాలని, అకుంఠిత దీక్షతో జీవిత లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటిని సాధించుటకు ప్రణాళికలను రూపొందించుకోవాలని, ఆ లక్ష్యాలని సాధించి, దేశ ప్రగతి కై పాటుపడాలని అభిప్రాయ పడ్డారు. వారు మీడియా తో మాట్లాడుతూ, ఈ శిక్షణా శిబిరములో వివిధ బెటాలియన్లకు చెందిన 450 మంది క్యాడెట్లకు ఇచ్చే వార్షిక శిక్షణ తో పాటు ఆంధ్ర-తెలంగాణ లోని ఎన్. సి. సి.గ్రూపుల మధ్య మైక్రోలైట్ ఫ్లయింగ్, ఎరో మోడలింగ్, స్కిట్ షూటింగ్, రేంజ్ ఫైరింగ్, టెంట్ పిచింగ్ వంటి ఈవెంట్లలో సుమారు 150 మంది క్యాడెట్ల మధ్యన పోటీ ఉంటుందని తెలియచేయడం జరిగింది.. ఈ శిక్షణ పోటీలు ఈ నెల 16 వ తేదీ వరకు కొనసాగుతాయని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వింగ్ కమాండర్ వినోద్ కుమార్ ఆర్యా, యూనిట్ అడ్జుటెంట్ వారెంట్ ఆఫీసర్ ఏ. కే.త్రిపాఠీ, ఎన్సీసీ అధికారులు లెఫిటెనెంట్ ఓంకార్ , చీఫ్ ఆఫీసర్స్ ఎన్. మనుజేందర్ రెడ్డి, ఎమ్. డి.ఖలీలుద్దీన్, ఫస్ట్ ఆఫీసర్స్ కె.సందీప్ కుమార్,టీ.శ్రీనివాస్, సెకండ్ ఆఫీసర్ ఎమ్ .తిరుమల్ సి. టీ. ఓ.బి.అనిల్ కుమార్ , జి. సి. ఐ.శీతల్ రానా, వివిధ గ్రూప్ లనుండి వచ్చిన పి. ఐ.స్టాఫ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకం జెన్ - జీ విద్యార్థుల ఉద్యమం.

పి.డి.ఎస్.యు."రాష్ట్ర సదస్సు"లో ప్రముఖ విద్యావేత్త ఐ.వి. రమణ రావు.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 8.** శనివారం కాకతీయ యూనివర్సిటీలోని హిస్టరీ సెమినార్ హాల్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో "ఢిల్లీలో జెన్ -జీ విద్యార్థుల ఉద్యమం- పరిశీలన -మన కర్తవ్యం"అనే అంశంపై "రాష్ట్రస్థాయి సదస్సు" పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్విలి అధ్యక్షతన జరిగింది.ఈ సదస్సులో ప్రముఖ విద్యావేత్త ఐ.వి. రమణ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వాలే కాదు, రాజ్యాలు సైతం కూలిపోతాయనేది చారిత్రక సత్యం అని ప్రపంచ దేశాల్లోని విద్యార్థుల్లోకం నిరూపించిందని తెలిపారు.ఇటీవల దేశంలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ ఢిల్లీలో సోనమ్ వాంగ్‌చుక్, అభిజీత్ దీప్కే నేతృత్వంలో జెన్ -జీ విద్యార్థులు కొనసాగించిన పోరాటం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నేటి కార్పొరేట్, పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులకు ఈ ఉద్యమం కొత్త ఉత్సాహాన్ని, పోరాట స్ఫూర్తిని అందించిందన్నారు. విద్యార్థులపై జరిగిన దమనకాండను దేశ ప్రజలు తీవ్రంగా ఖండించారని, విద్యార్థుల ఉద్యమానికి సమాజంలోని వివిధ వర్గాలు సంఘీభావం ప్రకటించాయని గుర్తు చేశారు.శాంతియుత, ప్రజాస్వామ్య పద్ధతుల్లో జరిగే ఉద్యమాల ముందు పాలకులు తలవంచక తప్పదనే సందేశాన్ని ఈ పోరాటం సమాజానికి అందించిందని కొనియాడారు.ఈ ఉద్యమాన్ని దారి మళ్లించేందుకు బిజెపి అనుబంధ సంస్థలు , మోడీ -అమిత్ షా త్రయం వివిధ స్థాయిల్లో కుట్రలు, తప్పుడు ప్రచారాలు, విద్వేషపూరిత ప్రచారాలకు పూనుకున్నప్పటికీ విద్యార్థుల సంఘటిత శక్తి వాటిని తిప్పికొట్టిందన్నారు. కుల, మత, ప్రాంతీయ విభజనల ద్వారా విద్యార్థుల ఐక్యతను దెబ్బతీయాలనే మోడీ ప్రభుత్వ ప్రయత్నాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు.నేటి జెన్ జీ విద్యార్థుల పోరాటం కేవలం విద్యా వ్యవస్థలో సంస్కరణలకే పరిమితం కాకుడదని ఆకాంక్షించారు.నేటి విద్యార్థులంతా సంఘటితంగా ఉద్యమించి అందరికీ ఉచిత, నాణ్యమైన, సమాన విద్య,వైద్యం ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పన కోసం, సామాజిక ,సాంస్కృతిక ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా, ఆర్థిక సమానత్వం కోసం, రాజకీయాలలో నైతిక విలువల పరిరక్షణ కొరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబోలా అనిల్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, బి. నరేందర్, బుర్ర వీరభద్రం, రాష్ట్ర సహాయ కార్యదర్శులు డి. సురేష్, బోయినపల్లి అజయ్, రాష్ట్ర కోశాధికారి అంగిడి కుమార్, రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ పి. అనూష, రాష్ట్ర నాయకులు సీతారాం, సెంట్రల్ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ నాగరాజు తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, మారుతి, దండు వినయ్, వెంకటేష్, మహేష్, కిరణ్, శశికిరణ్, హరీష్, కాకతీయ యూనివర్సిటీ నాయకులు అలువాల నరేష్, సంగీత, అనిల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరిగితే కానీ స్పందించరా!..



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 8.** ఏనుమాముల మార్కెట్ నుంచి దేశాయిపేటకు వెళ్లే దారిలో రోడ్డంతా గుంతలమయం కావడంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు. ప్రతిరోజూ లారీలను రోడ్డుపై నిలుపుతున్న లారీ డ్రైవర్లు. కల్లాలలో కట్టుకోవాల్సిన తాళ్ళను నడి రోడ్డుపై కడుతున్నవైనం. పట్టించుకోని పోలీసులు. లారీలను రోడ్డుపై నిలపడంతో వాహనదారులు, పాదచారులు, మహిళలకు ఇబ్బందులు. రోడ్డుపై ఇష్టారాజ్యంగా లోడ్ చేసిన లారీలు నిలిపివేత. ప్రమాదాలు జరిగితే కానీ స్పందించరా అని విమర్శిస్తున్న స్థానికులు...

## ఐటీసీ గేటు వద్ద శ్రీరామ్ కుటుంబం రణభేరి మృతదేహంతో కుటుంబ సభ్యుల ధర్నా..

న్యాయం జరిగే వరకు కదిలేది లేదంటూ హెచ్చరిక గతంలో మృతుల కుటుంబాలకు న్యాయం చేశారు.. మాకు ఎందుకు చేయరు.



**బూర్గంపాడు ఆగస్టు 8 రన్ న్యూస్ ప్రతినిధి.** సారపాక: ఐటీసీ పీఎస్పీడీ కర్మాగారం గేటు వద్ద శ్రీరామ్ కుటుంబ సభ్యులు మృతదేహంతో చేపట్టిన ధర్నా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఐటీసీలో విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ప్రధాన రహదారిపైకి వస్తున్న సమయంలో లారీ ఢీకొనడంతో శ్రీరామ్ అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలంటూ ఐటీసీ గేటు ముందు ఆందోళనకు దిగారు. ఐటీసీలో విధులు ముగించుకుని బయటకు వచ్చిన కొద్దిసేపటికే కర్మాగారానికి సమీపంలోనే ప్రమాదం జరిగిందని, ఈ నేపథ్యంలో ఐటీసీ యాజమాన్యం బాధ్యత తీసుకుని శ్రీరామ్ కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. అగ్రిమెంట్ ప్రకారం తమ కుటుంబానికి రావాల్సిన న్యాయం, పరిహారం, భరోసాపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. కన్నీటితో గేటు ముందు కుటుంబ సభ్యుల నిరసన శ్రీరామ్ మృతదేహాన్ని ఐటీసీ గేటు ముందు ఉంచి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ ధర్నా నిర్వహించారు. శ్రీరామ్‌ను కోల్పోయిన తమ కుటుంబ పరిస్థితిని ఐటీసీ యాజమాన్యం అర్థం చేసుకుని తక్షణమే స్పందించాలని కోరారు. "మా కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదు. మా డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తాం" అంటూ కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. ధర్నాకు సర్పంచ్ సంఘీభావం శ్రీరామ్ కుటుంబ సభ్యులు చేపట్టిన ధర్నాకు సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ సంఘీభావం తెలిపారు. ఐటీసీ గేటు వద్ద ఉంచిన శ్రీరామ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించరు శ్రీరామ్ కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు తగిన పరిహారం కుటుంబానికి భరోసా కల్పించాలని డిమాండ్ కుటుంబ సభ్యులు బంధువులు న్యాయం జరిగేంత వరకు చేస్తున్న ధర్నా విరమించేదే లేదని శ్రీరామ్ కుటుంబ సభ్యులు తేల్చి చెప్పడంతో ఐటీసీ గేటు వద్ద ఉధృత పరిస్థితి నెలకొన్నది.

# శాంతి మరియు తృప్తి!!!

**25 వయసున్న కుర్రాడి ప్రయాణ అనుభవం !!!**

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు8.** రైలు మెల్లగా స్టేషన్‌ను వదిలి బయలుదేరుతోంది. కిటికీలోంచి చల్లని గాలి లోపలికి వస్తోంది. ఎదురుగా ఒక చిరునవ్వుతో కూర్చున్న సుమారు 65 ఏళ్ల మహిళ కనిపించింది. చిన్న బ్యాక్‌ప్యాక్‌తో ఒంటరిగానే మనాలీకి ప్రయాణిస్తోంది. ఆసక్తిగా నేను అడిగాను: ఆంటీ, ఒంటరిగా వెళ్తున్నారా? భయం వేయదా? ఆమె నవ్వింది. ఆ నవ్వులో ఎన్నో సంవత్సరాల భారాన్ని దించేసిన ప్రశాంతత కనిపించింది. ఆమె చెప్పింది: "బాబూ... అందరూ నా చుట్టూ ఉన్నప్పుడే నాకు ఎక్కువ భయం ఉండేది. ఇప్పుడు ఒంటరిగా ఉన్నాను... అందుకే నిజమైన స్వేచ్ఛను అనుభవిస్తున్నాను." ఆ ప్రయాణంలో ఆమె చెప్పిన కొన్ని జీవిత సత్యాలు మీతో పంచుకోవాలనిపించింది. 1. అన్నింటినీ నియంత్రించాలనే కోరికను వదిలేశాను "ఇంతకుముందు నా భర్త, పిల్లలు, ఇంటి ఖర్చులు... అన్నీ నా నియంత్రణలో ఉండాలని అనుకునేదాన్ని. ఇప్పుడు వాటిని ఇసుకలా చేతివేళ్ల మధ్య జారిపోనిస్తాను. జీవితం చాలా తేలికగా అనిపిస్తోంది."ఇతరులపై అంచనాలు పెట్టుకోవడం మానేశాను "నా కొడుకు ఫోన్ చేస్తే సంతోషమే. చేయకపోయినా బాధ లేదు. నేను అతనికి జన్మనిచ్చాను... జీవితాంతం నాపైనే బాధ్యత తీసుకునే ఒప్పందం చేయలేదు." ఇతరులను మార్చాలని ప్రయత్నించడం మానేశాను"యాభై సంవత్సరాలు నా భర్తను మార్చాలని ప్రయత్నించాను. ఆయన మారలేదు. చివరకు నేను మారాను... నా జీవితంలో శాంతి వచ్చింది." అందరినీ సంతోషపెట్టాలనే తపనను వదిలేశాను "కోడలు, బంధువులు, సమాజం... అందరినీ సంతోషపెట్టే క్రమంలో నన్ను నేను మరిచిపోయాను. ఇప్పుడు నాకు నేను నిజాయితీగా ఉంటాను." ప్రతి చిన్న తప్పుకూ నన్ను నేనే నిందించుకోవడం మానేశాను "కూరలో ఉప్పు తక్కువైనా రోజులు పాటు బాధపడేదాన్ని. ఇప్పుడు 'నేను దేవతను కాదు... మనిషిని' అని నవ్వుకుని ముందుకు వెళ్తాను." ప్రతి ఫలితం గురించి ఆందోళన పడటం మానేశాను "రైలు సమయానికి వస్తుందా? ఆలస్యమవుతుందా? అది నా చేతుల్లో లేదు. అందుకే ఒక కప్పు టీ తాగుతూ, కిటికీ బయట అందాలను ఆస్వాదిస్తాను." రేపటి భయంతో ఈరోజును త్యాగం చేయడం మానేశాను "రేపు మోకాళ్లు నొప్పి చేస్తాయేమో అని ఈరోజు కొండ ఎక్కకుండా ఎందుకు ఉండాలి? ఈరోజు ఎక్కగలిగితే... ఎక్కుతాను." నా నియంత్రణలో లేని విషయాలపై శక్తిని వృథా చేయడం మానేశాను "ప్రభుత్వం ఏమి చేస్తుంది? పొరుగువారు ఏమంటారు? వాటిని వదిలేశాను. ఇప్పుడు నా రక్తపోటు కూడా ప్రశాంతంగానే ఉంటుంది." ఇప్పుడు నేను ఏమి చేస్తున్నాను? "నన్ను నేను చూసుకుంటున్నాను. నన్ను నేను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాను. ప్రజలు ఏమన్నా... ఒక చెవిలో విని, మరో చెవిలో వదిలేస్తాను." కిటికీ బయట చూస్తూ ఆమె ఇలా చెప్పింది: "నది ఏ దిశలో ప్రవహించాలో నేను నిర్ణయించలేను. కానీ తుఫాను వచ్చినప్పుడు నా పడవ సమతుల్యం కోల్పోకుండా చూసుకోవడం మాత్రం నా చేతిలో ఉంది. తెడ్లు నా చేతుల్లోనే ఉన్నాయి."తరువాత చిరునవ్వుతో ఇలా అంది: "శాంతి అనేది షాపింగ్ మాల్స్‌లో దొరకదు. రాత్రి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా ప్రశాంతంగా నిద్రపోగలిగే దిండులో ఉంటుంది. భయం లేకుండా ఒంటరిగా నడవగలిగే అడుగుల్లో ఉంటుంది." మనాలీ చేరుకోగానే దిగేందుకు



సిద్ధమవుతూ ఆమె తిరిగి చూసి ఇలా అంది: "యవ్వనంలో నా చుట్టూ ఒక ప్రపంచాన్ని నిర్మించడానికి జీవితాన్ని వెచ్చించాను. వృద్ధాప్యంలో నన్ను నేను మళ్లీ నిర్మించుకుంటున్నాను. అందుకే ఇప్పుడు నా ముఖంలో చిరునవ్వు ఉంది. ఎందుకంటే భారాలన్నీ దించేశాను. ఇప్పుడు మిగిలింది 'నేను' మాత్రమే." నీతి:సంతోషం అనేది జీవితంలో మరిన్ని విషయాలను కూడబెట్టుకోవడం వల్ల కాదు... మనల్ని భారంగా మార్చే వాటిని వదిలేయడం వల్ల ప్రారంభమవుతుంది. "వదిలేయడం కూడా ఒక కళ. ఆ కళను నేర్చుకున్నవారే నిజమైన శాంతిని, తృప్తిని ఆస్వాదిస్తారు."

## ఏపీటీడీసీ ఆధ్వర్యంలో విజయవాడ - వాడపల్లి- విజయవాడ ఒక రోజుటూర్ ప్యాకేజీ ప్రారంభం.....

**జండా ఊపి ప్రారంభించిన ఏపీటీడీసీ జనరల్ మేనేజర్ టి.ఎస్.వి. నారాయణ**




**విజయవాడ, 08, రన్ ప్రతినిధి:**రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ఆధ్వర్యంలో విజయవాడ– వాడపల్లి – విజయవాడ వాహన బస్సును శనివారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ కేంద్రం వద్ద ఏపీటీడీసీ జనరల్ మేనేజర్ టి.ఎస్.వి. నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. భక్తులకు, పర్యాటకులకు అధునాతన సౌకర్యవంతమైన రవాణా, ఆహార వసతులతో ప్రణాళికాబద్ధమైన తీర్థయాత్ర అనుభవాన్ని అందించటంలో భాగంగా ప్యాకేజీని రూపకల్పన చేసినట్లు ఆయన అన్నారు. ప్రతీ శనివారం ఉదయం 4 గంటలకు ప్రారంభమై రాత్రి 7 గంటలకు తిరిగి విజయవాడ చేరుకుంటామన్నారు. ప్యాకేజీ ధర పెద్దలకు రూ. 1,160/–, పిల్లలకు రూ. 1,000/– గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రుసుములో సౌకర్యవంత బస్సు రవాణా ఛార్జీలతో పాటు ఉదయం అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన వసతి కలిగి ఉంటాయని అన్నారు. ఆలయ దర్శనం టికెట్ ఛార్జీలను పర్యాటకులే స్వయంగా భరించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రత్యేక యాత్రను సద్వినియోగం చేసుకోవాలనుకునే భక్తులు మరియు పర్యాటకులు ఀఀఀ.ఖజ్ఞ్‌సఎ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో గానీ, లేదా విజయవాడ బందర్ రోడ్, లెమన్ ట్రీ హోటల్ పక్కన ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ వద్ద నేరుగా సంప్రదించి తమ సీట్లను ముందుగానే బుక్ చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడ్ జనరల్ మేనేజర్ టి ఎస్ వి నారాయణ తెలిపారు. (సహాయసంచాలకులు, రాష్ట్ర సమాచార కేంద్రం, విజయవాడ)

## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పార్టీ నాయకులు



**మంగపేట ఆగస్టు8( రన్ న్యూస్ )** మంగపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన దీ=నా పార్టీ గ్రామ యూత్ నాయకులు కూకట్ల చంటి, తల్లి గార్రైన, కూకట్ల సమ్మక్క, అనారోగ్యంతో మృతి చెందగా, ఈ రోజు వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన దీ=నా పార్టీ మంగపేట మండల మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జిల్లా సీనియర్ నాయకులు, లికుడుముల లక్ష్మి నారాయణ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,జిల్లా నాయకులు తాటి కృష్ణ, చిట్టీమల్ల సమ్మయ్య, పార్టీ నాయకులు, గాదె శ్రీనివాస చారి, ఎస అయూబ్, ముగల రమేష్, మండల మాజీ సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, యూత్ నాయకులు, ముప్పారాపు సందీప్, జాడి కృష్ణ, బిల్పటి భాస్కర్, ముగల శ్రీను, కోలుకుల,దేవా పిల్లి, ప్రతాప్, కూకట్ల శ్రీను, కూకట్ల సురేష్,నరేష్,సాయి కమల్, భాను చందర్ రావు,తరుణ్, కొండల్ బాలు, తదితరులు పాల్గొన్నారు,

## ఆగస్టు 10న వరంగల్ జిల్లాలో జైల్ భరో ను జయప్రదం చేయండి

**సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు**




**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** కిలా వరంగల్ మండలం రంగశాయి పేట జంక్షన్ యందు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండీ బషీర్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన జైల్ భరో ఆటో ప్రచార జాతను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర వంగూరు రాములు హాజరై జెండా ఊపి ప్రచార జాతను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూల, కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తున్నదని ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ బహుళ జాతి సంస్థలకు తాకట్టు పెడుతుంది అనీ నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు ప్రజాతంత్ర వాదులు పోరాడాలని క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకోవాలని అందుకోసం దేశవ్యాప్తంగా ఆగస్టు 10న రాష్ట్రవ్యాప్తంగా జైల్ భరో నిర్వహించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కేంద్రంలో నీ బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్ ల అమలుకు ఫైనల్ రూల్స్ ను నోట్ పై చేసి 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందనీ రోజువారి పని దినాన్ని 8 గంటల నుండి 12 గంటలకు పెంచుకు నేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛని ఇచ్చారనీ సమ్మెకులను కాలరాస్తూ ఆంక్షలు విధించారనీ కార్మిక సంఘాల గుర్తింపు రిజిస్ట్రేషన్ లో కష్టతరం చేశారనీ అన్నారు, కార్మికులకు కనీస వేతన చట్టం లేకుండా చేశారు అదేవిధంగా రైతులకు విత్తన సవరణ చట్టం విద్యుత్ సాధన చట్టం స్మార్ట్ మీటర్లు ప్రజలను మరింత దోచుకుని ప్రైవేట్ కంపెనీలకు వ్యవసాయ కూలీలకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుచేసి జి బి జి రామ్ జి పథకాన్ని తీసుకొచ్చారని నుండి కేంద్ర ప్రభుత్వం తన బాధ్యత నుండి వైద్యులతో ఉండాలని ఈ రకంగా దేశంలో కార్మికులు రైతులు అందరికీ నష్టం కలిగించే ఈ విధానాలైనా ఇప్పటికీ అనేకసార్లు సమ్మెలు పోరాటాలు నిర్వహించిన ఈ ప్రభుత్వానికి పార్లమెంట్లో మెజారిటీ ఉన్నదని అహంతో ఇంతటి అన్యాయానికి వడగట్టిందని ఈ అన్యాయాలను తీవ్రంగా ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని దానికి గాను భారత దేశ వ్యాప్తంగా కీర్తిని ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు రైతు సంఘాలు వ్యవసాయ కూలీ సంఘాలు ఐక్య పిలుపులో భాగంగా జైల్ భరో కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్నామని వరంగల్లో పోచమ్మ ప్రాంతంలో జరిగే ఈ జైల్ బరో నిరసన ధర్నా లో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ మాట్లాడుతూ సిఐటియు మరియు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా దేశవ్యాప్త జైలు బరువు కార్యక్రమం వరంగల్ జిల్లా కేంద్రం పోచం మైదాన్ లో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నా కార్యక్రమం లో జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులు రైతులు కూలీలు వ్యాపారులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు స్కీం వర్కర్స్ మహిళా ఉద్యోగులు యువకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు తాటికాయల రత్నం మొగుళ్ళ అనిల్ మన్నూరి జ్యోతి సింగారపు కృష్ణ కోమల కార్మికులు తదితర పాల్గొన్నారు

## వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ఎక్సైజ్, ఎన్ ఫోర్స్ మెంట్, పోలీసుల దాడులు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 8.** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ ,పోలీసులు దాడులు నిర్వహించి గుడుంబా తయారిలో కలిపే కెమికల్ ను పట్టుకున్న అధికారులు. శ్రీ వేంకటేశ్వర కిరాణం అండ్ జనరల్ స్టోర్స్ యజమాని పుట్టరామస్వామి పై కేసు నమోదు.

## సరైన టికెట్ లేకుండా రిజర్వేషన్ కోచ్లోకి వెళ్తే రూ.2వేలు ఫైన్!..



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 8.** రిజర్వేషన్ కోచ్లలోకి అక్రమ ప్రవేశాలను అరికట్టేందుకు దక్షిణ మధ్య రైల్వే కఠిన నిబంధనలు తెచ్చింది.సరైన టికెట్ లేకుండా రిజర్వుడ్ కోచ్లోకి వెళ్తే రూ.2,000వరకు జరిమాన విధించనున్నట్లు ప్రకటించింది.రిజర్వ్ ప్రయాణికులను అడ్డుకుంటే రూ.1,000 జరిమానా విధిస్తామని తెలిపింది.జరిమానా చెల్లించకపోతే కోర్టు ద్వారా రూ.3,000వరకు ఫైన్ పడుతుందని హెచ్చరించింది.జనరల్ టికెట్లతో రిజర్వేషన్ కోచ్లోకి రావద్దని స్పష్టంచేసింది.

## ఘనంగా పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ



**రన్ న్యూస్:వికారాబాద్ దౌల్తాబాద్ :** మండలంలోని బిచ్చల్ గ్రామంలో శనివారం నాడు పండుగ సాయన్న విగ్రహాన్ని రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చిన్న రాములు, చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చేన్న రాములు ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న బహుజనుల పోరాట స్ఫూర్తి ప్రదాతగా కొనియాడారు, నిజాం పరిపాలన కాలంలో పేద ప్రజలు తిండి లేక అల్లాడుతున్న సమయంలో మరోవైపు దొరలు భూస్వాములు గ్రామాలపై పెత్తనం చెలాయిస్తూ పేదల పాడి పంటలను భూములను దోచుకుంటూ ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసేవారని తెలిపారు, ఈ దోపిడీని, అన్యాయాన్ని సహించలేని పండుగ సాయన్న తన సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని ప్రజలను చైతన్యపరిచారని అన్నారు,ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజలకు అండగా నిలిచి దొరల గడీలపై దాడులు చేసి సంపదను స్వాధీనం చేసుకుని పేదలకు పంచిపెట్టిన ధైర్యశాలి కొనియాడారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ వెంకట్ రెడ్డి,మరియు గ్రామస్తులు భగవంతు, కూర వెంకటయ్య,ముదిరాజ్ సంగం అధ్యక్షులు కోట్ల హనుమంతు, ఆశప్ప,గ్రామ ముదిరాజ్ యువకులు, గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మ్యాప్ వార్‌కు భారత్ గట్టి కౌంటర్..

అరుణాచల్ ప్రదేశ్ విషయంలో చైనా దూకుడుకు కళ్లెం వేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 27 వ్యూహాత్మక ప్రాంతాలకు అధికారికంగా పేర్లను ఖరారు చేసింది. ఈ పేర్లను సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల్లో చేర్చనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ జాబితాలో అప్పర్ సుబన్‌సిరి జిల్లాలోని లాంగ్జు, మాజా, బిసా వంటి కీలక సరిహద్దు గ్రామాలు ఉన్నాయి. వీటితో పాటు, జో లా, రిజా లా, పుకుర్ లా, థాగ్ లా అనే నాలుగు పర్వత కనుమలు, ఎత్తైన సంభో సరోవర్ సరస్సు, షేర్–ఎ–థాపా స్మారక చిహ్నం వంటి ప్రదేశాలు కూడా ఉన్నాయి. అంజావ్, చాంగ్‌లాంగ్, వెస్ట్ కామెంగ్, లోహిత్, తవాంగ్ జిల్లాల్లోని పలు ప్రాంతాలకు కూడా పేర్లను స్థిరీకరించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని ప్రాంతాలకు చైనా పదేపదే కొత్త పేర్లు పెడుతూ వివాదం సృష్టిస్తున్న నేపథ్యంలో, భారత్ ఈ చర్యలు చేపట్టింది. ఈ ప్రాంతాలపై స్పష్టత ఇవ్వడం, ప్రజలకు అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రదేశాల్లో చాలా వరకు ఇప్పటికే భారత సైనిక మ్యాపుల్లో ఉన్నాయని, ఇప్పుడు సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల్లో చేర్చడం ద్వారా ప్రాదేశిక సరిహద్దులపై ఎలాంటి అస్పష్టత లేకుండా పోతుందని అధికారులు వివరించారు. 1959 నాటి లాంగ్జు ఘటన, 1962 యుద్ధంతో సంబంధం ఉన్న చారిత్రక ప్రదేశాలు కూడా ఈ జాబితాలో ఉండటం గమనార్హం. పేర్లు మార్చినంత మాత్రాన అరుణాచల్ ప్రదేశ్ తమ అంతర్భాగమన్న వాస్తవం మారదని భారత్ ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూనే ఉంది. ఈ తాజా నిర్ణయంతో తన ప్రాదేశిక సమగ్రత విషయంలో భారత్ ఎంత దృఢంగా ఉందో మరోసారి స్పష్టమైంది.

## 'మహిళా రిజర్వేషన్లకు షరతులెందుకు?'

మహిళా రిజర్వేషన్ల అమలుపై అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ఇవ్వాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ఎంపీ రాహుల్ గాంధీ గట్టిగా స్పందించారు. మహిళలకు శాసనసభల్లో రిజర్వేషన్లు కల్పించే 2023 నాటి చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలును లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అయిన డీలిమిటేషన్‌తో ఎందుకు ముడిపెడుతున్నారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా ఈ విషయం తనకు మరింత బాగా తెలిసి ఉండాలని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. 2023లో పార్లమెంటు ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టానికి కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించే సమయంలో కాంగ్రెస్ తన వైఖరిని స్పష్టంగా వెల్లడించిందన్నారు. అయితే చట్టం ఆమోదమై దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు దాని అమలును డీలిమిటేషన్‌తో అనవసరంగా ముడిపెట్టాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. 2023 నాటి చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

**అసలేం జరిగిదంటే?**

మహిళా శక్తి గురించి రాహుల్ గాంధీ మాట్లాడిన వీడియోను కాంగ్రెస్? ఎక్స్?లో విడుదల చేసింది. అందులో భారత మహిళల శక్తి బందీగా ఉండిపోయిందని, రాజకీయాలు, వ్యాపారాల్లోనే కాదు, సొంతింట్లో కూడా తమను తాము వ్యక్తపరచుకునే అవకాశం దొరకట్లేదని అన్నారు. కనీసం ఊహించుకునే స్వేచ్ఛ లేదని, వీధుల్లో సౌకర్యవంతంగా నడవలేకపోతున్నారని పేర్కొన్నారు. మహిళలు తమను తాము వ్యక్తపరచుకోలేని ఏ దేశమూ విజయం సాధించలేదని భావిస్తున్నట్లు చెప్పారు. మహిళల భాగస్వామ్యం లేకపోతే, వారి గళం వినిపించే అవకాశం రాకపోతే, మన దేశం అసంపూర్ణంగా, కుంటుపడిన స్థితిలోనే ఉంటుందని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చేయడమే తాను చేసే రాజకీయాల్లో కీలకమైన అంశమని అన్నారు.

**రాహుల్ ఆలోచనా విధానంలో మార్పు : కిరణ్ రిజిజు**

దీనిపై కిరణ్ రిజిజు స్పందిస్తూ కాంగ్రెస్?పై విమర్శలు చేశారు. మహిళల విషయంలో రాహుల్ గాంధీ ఆలోచనా విధానంలో మార్పు కనిపిస్తోందని తెలిపారు. అదే స్ఫూర్తితో మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ షరతులు లేని మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ వ్యాఖ్యలకే రాహుల్ గాంధీ తాజాగా సమాధానమిచ్చారు. కాంగ్రెస్ ఇప్పటికే బిల్లుకు మద్దతు తెలిపిందని, కొత్తగా మద్దతు ప్రకటించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బదులుగా ఆమోదించిన చట్టాన్ని అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు.

**మహిళలకు 33 శాతం రిజర్వేషన్**

2023లో తీసుకొచ్చిన నారీ శక్తి వందన్ అధినియమ్ ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదన ఉంది. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. ఈ చట్టం పార్లమెంటులోని రెండు సభల్లోనూ ఆమోదం పొందింది. అయితే దాని అమలుకు సంబంధించిన తదుపరి ప్రక్రియ ముందుకు సాగలేదు. రాజ్యాంగ సవరణకు సంబంధించిన 131వ సవరణ బిల్లు లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ సాధించలేక ఏప్రిల్ 17న విగిపోయింది. మహిళా రిజర్వేషన్ల అమలును డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత చేపట్టాలన్న నిబంధనపై కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన రెండింటినీ ఒకదానితో ఒకటి అనుసంధానం చేయకూడదన్నది విపక్షాల ప్రధాన డిమాండ్. లోక్‌సభలో రాష్ట్రాల వారీగా స్థానాల సంఖ్యను పునఃపరిశీలించే డీలిమిటేషన్ ప్రక్రియపై కూడా విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.